ప్రజాశక్తి

శనివారం 30 సెప్టెంబర్ 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

సిఎం బహిరంగ సభకు హాజరైన జనం; బటన్ నొక్కి వాహనమిత్ర ఐదో విడత నిధులను జమ చేస్తున్న సిఎం జగన్మోహనరెడ్డి (అంతర్‌చిత్రంలో)

కృష్ణా రిటైనింగ్ వాల్ పొడిగింపు

'వాహన మిత్ర' జమలో సిఎం జగన్

ప్రజాశక్తి - భవానీపురం : కృష్ణానది కరకట్ట ప్రాంతంలో నిర్మిస్తున్న రిటైనింగ్‌ను మరింత పొడిగిస్తున్నట్లు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి చెప్పారు. వరుసగా ఐదో ఏడాది వైఎస్ఆర్ వాహనమిత్ర నిధులను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి శుక్రవారం బటన్ నొక్కి జమ చేశారు. విజయవాడ విద్యాధరపురంలో జరిగిన బహిరంగ సభలో రాష్ట్రవ్యాప్తంగా 2,75,931 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున రూ.279.93 కోట్ల ఆర్థిక సాయాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేశారు. తొలుత సభా వేదికపై ఏర్పాటు చేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి సీఎం జగన్ పూలమాలవేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిఎం జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే కృష్ణా కరకట్ట వెంబడి రూ.400 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మాణం జరుగుతోందన్నారు. ఎంఎల్‌ఎ వెలంపల్లి విజ్ఞప్తి మేరకు దీనిని మరింత పొడిగిస్తూ రూ.7 కోట్లు కూడా మంజూరు చేస్తున్నానని చెప్పారు. పశ్చిమ నియోజకవర్గంలో ఇంకా పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఎస్‌సి సోదరులకు రెల్లి కమ్యూనిటీ హాల్, ఐదు మసీదులకు రూ.3.50 కోట్లు, ఎస్‌సి శ్మశానవాటిక, కాపు కమ్యూనిటీ హాల్‌లకు నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. "ప్రజాస్వామ్య వ్యవస్థలో వాయిస్ ఆఫ్ ది పీపుల్ అంటారు. కానీ మీ బిడ్డ పరిపాలనలో వాయస్ ఆఫ్ ది వాయస్‌లెస్ అంటే... తన కష్టాన్ని చెప్పుకోలేనివాడు, తన ఆర్తిని వినిపించలేనివాడు, ఆ ప్రజల కోసం గొంతుకై వాళ్ల తరపున నిలబడుతున్న ప్రభుత్వం ఇది' అని సిఎం జగన్ పేర్కొన్నారు.

అనారోగ్యం బాధితులకు సాయం

'అధైర్య పడొద్దు...అండగా ఉంటా...' అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఓ బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. సిఎం జగన్‌కు పొందుగుల చిన్నారెడ్డి, నాగోజి చంద్ర శేఖర్ల అనారోగ్య సమస్యలను ఎంఎల్‌ఎ వెలంపల్లి వివరించారు. వారికి ఆర్థిక సాయం చేయాల్సిందిగా సిఎం ఆదేశించడంతో నగరంలోని భవానీపురంనకు చెందిన పొందుగుల చిన్నారెడ్డి కుంటుంబానికి, నాగోజి చంద్ర శేఖర్ కుటుంబానికి వారి ఇళ్ల వద్దకు కలెక్టర్ ఎస్.డిల్లీరావు, ఎంఎల్‌ఎ వెలంపల్లి వెళ్లి రూ.10 లక్షలు, రూ.లక్ష చెక్కులను అందజేశారు. స్థానిక కార్పొరేటర్ (మిగతా 7లో)

రోగుల ఫోల్డర్స్ బ్యాగ్‌లను విడుదలచేస్తున్నకలెక్టర్ డిల్లీరావు, ఎంఎల్‌ఎలు

304 వైద్య శిబిరాలకు ఏర్పాట్లు

- కలెక్టర్ డిల్లీరావు
- రోగుల ఫోల్డర్స్ బ్యాగ్‌లు విడుదల

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లాలో 304 వైద్య శిబిరాలను నిర్వహిస్తామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శు క్రవారం తాడేపల్లి క్యాంప్ కార్యాయలం నుండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ(నెడ్డి వర్చువల్గా ప్రారంభించారు. నగరంలోని కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్ డిల్లీరావు, ఎంఎల్‌ఎలు మల్లాది విష్ణువర్ధన్, వెలంపల్లి శ్రీనివాసరావు, వసంత కష్ణప్రసాద్, వైసిపి తూర్పు ఇన్చార్జ్ దేవినేని అవినాష్, జిల్లాకు చెందిన వైద్యాధికారులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా స్థాయి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించి రోగులకు అందించే ఫోల్డర్స్ బ్యాగ్స్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో 257, పట్టణ ప్రాంతాలలో 47 క్యాంపులను నిర్వహిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని వైద్య శిబిరాలు ఈనెల 30 నుండి నవంబర్ 9వ తేదీ వరకు, అర్బన్ ప్రాంతాల్లో అక్టోబర్ 5 నుండి నవంబర్ 16వ తేదీ వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఈ వైద్య శిబిరాలలో 111 మంది గైనిక్, జనరల్ మెడిసిన్, నెఫ్రాలజీ, అర్థోపెడిక్, ఈఎన్‌టి విభాగాలకు చెందిన స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉంటారన్నారు. ఆరోగ్య శిబిరాల్లో ప్రతి ఒక్కరికి ఏడు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి కేసు స్టడీతో కూడిన హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తామన్నారు. ఇటీవల జి. కొండూరు మండలం కవులూరు గ్రామంలో పైలెట్ మెడికల్ క్యాంపులో కొన్ని లోటుపాట్లను గుర్తించామని, వాటిని పరిగణలోకి తీసుకొని అటువంటివి జరగకుండా జాగ్రత్త వహిస్తామని తెలిపారు. ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్ మాట్లాడుతూ రోగులకు 14 రకాల వైద్య పరీక్షలను నిర్వహించి 105 రకాల మందులను ఉచితంగా పంపిణీ చేస్తారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం.సుహాసిని, ఆరోగ్య శ్రీ జిల్లా కో ఆర్డినేటర్ జి.సుమన్, డిపిఎంవో డాక్టర్ నవీన్ పాల్గొన్నారు.

విజయవాడ చేరిన యుటిఎఫ్ జాతాలు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి, విజయవాడ అర్బన్, నందిగామ, ఇబ్రహీంపట్నం : యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన జాతాలు శుక్రవారం రాత్రి విజయవాడ చేరుకున్నాయి. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుండి ఒకజాతా, అనంతపురం జిల్లా హిందూపురం నుండి మరోజాతా రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి విజయవాడ చేరుకున్నాయి. ఇచ్ఛాపురం నుండి వచ్చిన జాతా శుక్రవారం ఉదయం మచిలీపట్నంలో ప్రారంభమై చల్లపల్లి, ఉయ్యూరు, కంకిపాడు మీదుగా రాత్రికి ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ చేరుకుంది. ఈ సందర్భంగా మచిలీపట్నంలో యుటిఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు పి.రామ్‌దేవ్ పతాకాన్ని ఆవిష్కరించారు. మరో మాజీ అధ్యక్షులు పార్వతీశం పాల్గొన్నారు. ఉయ్యూరులోనూ పతాకావిష్కరణ జరిగింది. యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్, రాష్ట్ర కోశాధికారి బి.గోపిమూర్తి, రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, రాష్ట్ర కార్యదర్శి కె.ఎ.ఉమామహేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జె.లెనిన్‌బాబు, గౌరవాధ్యక్షులు నీలం ప్రభాకరరావు, కోశాధికారి ఎం వరప్రసాద్, జిల్లా కార్యదర్శులు బి.జి, గోపాలకృష్ణ, ఎన్. వెంకటేశ్వరరావు, అబ్దుల్ హబీబ్, టి.గంగరాజు, టి.నాగేశ్వరరావు, ఎల్.సుభాషిణి పాల్గొన్నారు. హిందూపురం నుండి ప్రారంభమైన జాతా శుక్రవారం గుంటూరు మీదుగా విజయవాడలో ప్రవేశించింది. మాజీ పిడిఎఫ్ ఎంఎల్‌సి బొడ్డు నాగేశ్వరరావు ఘన స్వాగతం (మిగతా 7లో)

ఇబ్రహీంపట్నంలో జాతాకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

ఆశాజనకంగా ఖరీఫ్

నేటితో ఈ- క్రాప్ నమోదు ముగింపు

జిల్లాలో పూర్తయింది 91 శాతమే

30 శాతం మాత్రమే ఈకెవైసి నమోదు

ప్రజాశక్తి - కష్ణాప్రతినిధి

2023-24 వ్యవసాయ సీజన్లో ఖరీఫ్ సాగు ఆశాజనకంగా ఉంది. ప్రకృతి సహకరించడంతో గత సీజన్ కన్నా అదనపు విస్తీర్ణంలో పంటలు సాగయ్యాయి. ఈ క్రాప్ నమోదు ప్రక్రియ శనివారంతో పూర్తి కానుంది. సాంకేతిక కారణాలతో ఇకెవైసి నమోదులో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఇప్పటి వరకు సాగైన విస్తీర్ణంలో 91 శాతం ఈ క్రాప్ నమోదు పూర్తవ్వగా, దీనిలో 30 శాతం మాత్రమే ఈకెవైసి జరిగింది.

జూన్ - సెప్టెంబరు మధ్య కాలాన్ని ఖరీఫ్ సీజన్‌గా పరిగణిస్తారు. ఈసీజన్లో సాధారణ సాగు విస్తరణం జిల్లాలో 4,42,435 ఎకరాలు కాగా, ఇప్పటివరకు 3,65,862 ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేశారు. వరి పంట సాధారణ సాగు విస్తీర్ణం 4,21,147.5 ఎకరాలు కాగా, గత సీజన్లో 3,50,502.5 ఎకరాల్లో సాగయింది. ఈఏడాది 3,54,085 ఎకరాల్లో ఇప్పటి వరకు సాగు చేశారు. గత ఏడాదితో పోల్చుకుంటే 4 వేల ఎకరాల విస్తీర్ణంలో అధికంగా సాగయ్యింది. కాల్వల శివారు ప్రాంతాల్లో ఇంకా నాట్లు వేస్తున్నారు. చెరకు సాధారణ విస్తీర్ణం 15,735 ఎకరాలు కాగా, ఇప్పటివరకు 7,765 ఎకరాల్లో, మినుము సాధారణ విస్తీర్ణం 2,252 ఎకరాలు కాగా, ఇప్పటివరకు 1937 ఎకరాల్లోనూ, వేరుశనగ 1975 ఎకరాలకుగాను 1,505 ఎకరాలలో సాగు చేశారు. వాతావరణం అనుకూలంగా ఉండటంతో సాగు విస్తీర్ణం గత సీజన్ కన్నా పెరిగింది. డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో కోడూరు, నాగాయలంక

తదితర సముద్ర తీర ప్రాంత మండలాల్లో వరి పంట ముంపు భారిన పడుతోంది. నష్టపోతున్న రైతులు రెండేళ్లుగా పంటలసాగుకు విముఖత చూపుతున్నారు. ఈ ఏడాధి జూలైలో అధిక వర్షలు కురిసినా తర్వాత తగ్గుముఖం పట్టాయి. దీంతో ముంపు సమస్య ఉండదని ఈ సీజన్లో రైతులు వరిసాగు మొదలెట్టారు. అక్టోబర్ 15 వరకు నాట్లు వేయనున్నారు. అక్టోబరు - మార్చి మధ్యలో సాగయ్యే పంటలను రబీ సీజన్‌గా పరిగణిస్తారు.

వ్యవసాయంలో ఈ-క్రాప్, ఈకెవైసి నమోదు కీలకంగా మారింది. రైతులు ప్రభుత్వ పరంగా రాయితీలు, పరిహారం పొందాలన్నా ఈ - క్రాప్ నమోదు తప్పనిసరి. జిల్లాలో ఆగస్టు 9వ తేదీ నుంచి ఈ - క్రాప్ నమోదు ప్రారంభమై శనివారంతో ముగియనుంది. కష్ణాజిల్లాలో ఇప్పటి వరకు 3,95,137ఎకరాల విస్తీర్ణంలో వివిధ పంటలు సాగుచేశారు. దీనిలో 3,60,768 ఎకరాలలో ఈ క్రాప్ నమోదైంది. జిల్లాలో 91 శాతం మంది రైతులు ఈ క్రాప్ నమోదు చేయించుకున్నారు. వీరంతా ఈకెవైసి చేయించుకోవాలి. అప్పుడే సంబంధిత రైతులు ప్రభుత్వ పథకాలకు అర్హులవుతారు. ధాన్యం సేకరణ తర్వాత సదరు రైతు బ్యాంకు ఖాతాలో నగదు జమవుతుంది. ఇప్పటివరకు ఈకెవైసి కేవలం 80 వేల ఎకరాలకు మాత్రమే జరిగింది. అంటే 30 శాతం మంది రైతులు మాత్రమే ఈకెవైసి చేయించుకున్నారు.

న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ న్యాయవాదులు శుక్రవారం ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది జోన్నెబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే చేసి న్యాయవాదులకు రక్షణ కల్పించాలని, 41 సిఆర్‌పిసిని వెంటనే రద్దు చేయాలని, న్యాయవాదుల డెత్ బెనిఫిట్స్‌ను 12 లక్షల వరకు పెంచాలని, అర్హులైన న్యాయవాదులు అందరికీ ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని, న్యాయవాదులకు రావాల్సిన 75 లక్షల రూపాయల గ్రాంట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పసుపులేటి సత్య శ్రీనివాసరావు, ఇవి జగన్నాథరావు, వెంకట్రామయ్య, సంతోష్, ధనుంజయుడు, బూడిద నరసింహారావు, మెట్టెల ఆంజనేయులు, దాసరి నాగేశ్వరరావు, కరిసే రత్నబాబు, రాజశేఖర్, నాగరాజు, కృష్ణయ్య పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

కిడ్నీ బాధితులకు మందులు ఉచితంగా ఇవ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి-గంపలగూడెం: మండలంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రోగులకు ప్రభుత్వం ఉచితంగా మందులు సరఫరా చేయాలని సిపిఎం నాయకులు. స్థానిక పార్టీ కార్యాలయం నుండి ప్రభుత్వాసుపత్రి వద్దకు శుక్రవారం ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలంలోని అనుములంక గ్రామంలో ఇటీవల స్థానిక ప్రభుత్వాసుపత్రి సిబ్బంది ప్రత్యేక కిడ్నీ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. క్రియాటిన్ రెండు పాయింట్లు దాటిన 35 మందిని గుర్తించినట్లు వివరించారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ప్రతినెలా వేలాది రూపాయలు మందులు ఖర్చు అవుతుందని, ప్రైవేటు ఆసుపత్రుల చుట్టూ తిరిగి ఇబ్బందులు పడుతున్నట్లు వివరించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఉచితంగా రోగులకు మందులు పంపిణీ చేయాలన్నారు. ఈ సందర్భంగా సంబంధిత వివరాలతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక వైద్యాధికారిని శృతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గువ్వల సీతారామిరెడ్డి, కమిటీ సభ్యులు మీసాల గోపాలకృష్ణ, మద్దిరెడ్డి వెంకటరెడ్డి, జానపాటి వెంకటేశ్వరరావు, బి శివరామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

దస్తావేజు లేఖర్ల నిరసన

ప్రజాశక్తి-మైలవరం: రిజిస్ట్రేషన్ వ్యవస్థలో ప్రభుత్వం తీసుకువచ్చిన 2.0 వ్యవస్థను రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద మైలవరంలోని దస్తావేజు లేఖర్లు పెన్‌డౌన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం గౌరవాధ్యక్షులు పగడాల సాంబశివరావు మాట్లాడుతూ పాత రిజిస్ట్రేషన్ విధానాన్ని కొనసాగించాలని, ప్రభుత్వం పెడుతున్న నిబంధనలను సులభతరం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానం వల్ల ఒక రిజిస్ట్రేషన్ చేయాలంటే ఎంతో సమయం పడుతుందని, అధికారులకు పని తక్కువగా ఉంటుందని, దస్తావేజు లేఖర్లే రిజిస్ట్రేషన్ సంబంధించిన ప్రక్రియ అంతా చేయాల్సి వస్తుందని చెప్పారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సబ్ రిజిస్టార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో తొమ్మండ్రు సాంబశివరావు, యరమల ఉమామహేశ్వరి, టి.శేషాచారి, బాష, వెంకటరావు పాల్గొన్నారు.

వాతావరణ మార్పుల వల్లే మిర్చికి తెగులు

ప్రజాశక్తి-ఎ.కొండూరు: వాతావరణంలో వచ్చిన మార్పుల వల్లే మిర్చి పైరుకు బొబ్బర తెగులు సోకుతుందని ఉద్యాన శాఖ అధికారులు డాక్టర్ ఎన్ రాజశేఖర్ అన్నారు. శుక్రవారం ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో కలిసి చీమలపాడులో బొబ్బర తెగులు సోకిన మిర్చి పంటలను పరిశీలించారు. బొబ్బర తెగులు నివారణకు రైతులు 1000 పిపిఎం ఒక మిల్లీమీటరు లేదా ఏసీ టామీ ఫ్రైడ్ 0.3 మిల్లీమీటర్లు ధమోమి దామిక్సం 0.2 మిల్లీమీటర్లు పిప్రో నిల్ రెండు మిల్లీమీటర్లు చొప్పున పిచికారి చేయాలని సూచించారు.

మిర్చి తోటలకు చుట్టూ బంతి, జొన్న, ఆముదం, మొక్కజొన్న పంటలను సాగు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ టిప్పు సుల్తాన్, మండల ఉద్యాన శాఖ అధికారి బి.నరేంద్రకుమార్, రామచంద్రరావు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై పోరాటాలు : కమల

మాట్లాడుతున్న కమల

ప్రజాశక్తి-వీరులపాడు: కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కమల కోరారు. సిఐటియు మండల కమిటీ సమావేశం సుబ్బమ్మ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. కమల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గాలపై నిర్బంధాన్ని ప్రయోగిస్తుందన్నారు. సమస్యల పరిష్కార కోసం పోరాటాలు నిర్వహించేందుకు కార్మికులందరు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటి యు మండల కార్యదర్శి లాలా అహ్మద్ గౌస, షేక్ మస్తాన్ వలి పాల్గొన్నారు.

వీధిలైట్ల సమస్యను పరిష్కరించండి

ప్రజాశక్తి-తిరువూరు: పట్టణంలో వీధిలైట్ల సమస్య తీవ్రంగా ఉందని ప్రతిపక్ష కౌన్సిలర్లతో పాటు అధికార పక్షానికి చెందిన కౌన్సిలర్లు ఆందోళన వ్యక్తం చేశారు. తిరువూరు నగర పంచాయతీ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్‌పర్సన్ గత్తం కస్తూరి భాయి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. రాత్రి వేళలో వీధిదిలైట్లు లేకపోవడంతో ప్రజలు నగర పంచాయతీ పాలనపై అసహనం వ్యక్తం చేస్తున్నారని అధికార పార్టీ కౌన్సిలర్లు పర్సా శ్రీనివాసరావు, తంగిరాల వెంకటరెడ్డి, ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్లు షేక్ హుసేన్, నల్లా సురేంద్ర పేర్కొన్నారు. ఆవుల సంచారం తిరువూరు పట్టణంలో విచ్చలవిడిగా ఉందని, వాటి యజమానులతో మాట్లాడి రోడ్లపై తిరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మొత్తం 11 అంశాలతో కూడిన ఎజెండాను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

NOTICE
IN THE COURT OF THE HON'BLE VII ADDL.DIST.JUDGE::VIJAYAWADA
A.S.No: 178 /2015

Between:
A.P. Capital Region Development Authority(CRDA), (Formerly known as VGTM UDA) Rep.by its Commissioner, Vijayawada ....Appellant
And
Uppalapati Seetharavamma & Others .....Respondents
To,
R-3: Motha Prathima Priyadarshini , D/o. B.V.Prasanna Kumar,
R-4: Perikala Prasanthi , D/o.Late B.V.Prasanna Kumar,
R-5: Bollapalli Sandeep, S/o.Late B.V.Prasanna Kumar,
All are R/o.Door No:40-9/4-2/1,Plot No:103A,Muncipal Employees Colony, Opp.Pinnamaneni Poly Clinic, Patamata,Vijayawada.

పై నెంబరు అప్పీలు దావాలో 3నుండి 5 వ రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీకు ముట్టనందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది: 10-10-2023న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చుడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:10-10-2023
పసుపులేటి నరసింహ రావు,
అప్పీలెంట్ తరపు అడ్వకేటు,
13/2 అరండల్ పేట,సెల్: 9848334346

NOTICE
IN THE COURT OF THE HON'BLE VII ADDL.DIST.JUDGE::VIJAYAWADA
A.S.No: 254 /2015

Between:
A.P. Capital Region Development Authority(CRDA), (Formerly known as VGTM UDA) Rep.by its Commissioner, Vijayawada ....Appellant
And
Gadapati Prasanna & Others .....Respondents
To,
R-3: Motha Prathima Priyadarshini , D/o. B.V.Prasanna Kumar,
R-4: Perikala Prasanthi , D/o.Late B.V.Prasanna Kumar,
R-5: Bollapalli Sandeep, S/o.Late B.V.Prasanna Kumar,
All are R/o.Door No:40-9/4-2/1,Plot No:103A,Muncipal Employees Colony, Opp.Pinnamaneni Poly Clinic, Patamata, Vijayawada.

పై నెంబరు అప్పీలు దావాలో 3నుండి 5 వ రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీకు ముట్టనందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది: 10-10-2023న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చుడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:10-10-2023
పసుపులేటి నరసింహ రావు,
అప్పీలెంట్ తరపు అడ్వకేటు,
13/2 అరండల్ పేట,సెల్: 9848334346

NOTICE
IN THE COURT OF THE HON'BLE VII ADDL.DIST.JUDGE::VIJAYAWADA
A.S.No: 165 /2015

Between:
A.P. Capital Region Development Authority(CRDA), (Formerly known as VGTM UDA) Rep.by its Commissioner, Vijayawada ....Appellant
And
Kimidi Venkata Rama Rao (died) & Others .....Respondents
To,
R-3: Motha Prathima Priyadarshini , D/o. B.V.Prasanna Kumar,
R-4: Perikala Prasanthi , D/o.Late B.V.Prasanna Kumar,
R-5: Bollapalli Sandeep, S/o.Late B.V.Prasanna Kumar,
All are R/o.Door No:40-9/4-2/1,Plot No:103A,Muncipal Employees Colony, Opp.Pinnamaneni Poly Clinic, Patamata, Vijayawada.

పై నెంబరు అప్పీలు దావాలో 3నుండి 5 వ రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీకు ముట్టనందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది: 17-10-2023న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చుడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:17-10-2023
పసుపులేటి నరసింహ రావు,
అప్పీలెంట్ తరపు అడ్వకేటు,
13/2 అరండల్ పేట,సెల్: 9848334346

NOTICE
IN THE COURT OF THE HON'BLE VII ADDL.DIST.JUDGE::VIJAYAWADA
A.S.No: 252 /2015

Between:
A.P. Capital Region Development Authority(CRDA), (Formerly known as VGTM UDA) Rep.by its Commissioner, Vijayawada… ….Appellant
And
Chandragiri Vishnuvardhana Rao & Others .....Respondents
To,
R-3: Motha Prathima Priyadarshini , D/o. B.V.Prasanna Kumar,
R-4: Perikala Prasanthi , D/o.Late B.V.Prasanna Kumar,
R-5: Bollapalli Sandeep, S/o.Late B.V.Prasanna Kumar,
All are R/o.Door No:40-9/4-2/1,Plot No:103A,Muncipal Employees Colony, Opp.Pinnamaneni Poly Clinic, Patamata,Vijayawada.

పై నెంబరు అప్పీలు దావాలో 3నుండి 5 వ రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీకు ముట్టనందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది: 10-10-2023న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చుడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:10-10-2023
పసుపులేటి నరసింహ రావు,
అప్పీలెంట్ తరపు అడ్వకేటు,
13/2 అరండల్ పేట,సెల్: 9848334346

NOTICE
IN THE COURT OF THE HON'BLE VII ADDL.DIST.JUDGE::VIJAYAWADA
A.S.NO: 167 /2015

Between:
A.P. Capital Region Development Authority(CRDA), (Formerly known as VGTM UDA) Rep.by its Commissioner, Vijayawada.......Appellant
And
Perumalla Gurunadham & Others .....Respondents
To,
R-3: Motha Prathima Priyadarshini , D/o. B.V.Prasanna Kumar,
R-4: Perikala Prasanthi , D/o.Late B.V.Prasanna Kumar,
R-5: Bollapalli Sandeep, S/o.Late B.V.Prasanna Kumar,
All are R/o.Door No:40-9/4-2/1,Plot No:103A,Muncipal Employees Colony, Opp.Pinnamaneni Poly Clinic, Patamata,Vijayawada.

పై నెంబరు అప్పీలు దావాలో 3నుండి 5 వ రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీకు ముట్టనందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది: 10-10-2023న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చుడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:10-10-2023
పసుపులేటి నరసింహ రావు,
అప్పీలెంట్ తరపు అడ్వకేటు,
13/2 అరండల్ పేట,సెల్: 9848334346

NOTICE
IN THE COURT OF THE HON'BLE VII ADDL.DIST.JUDGE::VIJAYAWADA
A.S.No: 176 /2015

Between:
A.P. Capital Region Development Authority(CRDA), (Formerly known as VGTM UDA) Rep.by its Commissioner, Vijayawada ….Appellant
And
Uppalapati Samba Siva Rao & Others .....Respondents
To,
R-3: Motha Prathima Priyadarshini , D/o. B.V.Prasanna Kumar,
R-4: Perikala Prasanthi , D/o.Late B.V.Prasanna Kumar,
R-5: Bollapalli Sandeep, S/o.Late B.V.Prasanna Kumar,
All are R/o.Door No:40-9/4-2/1,Plot No:103A,Muncipal Employees Colony, Opp.Pinnamaneni Poly Clinic, Patamata,Vijayawada.

పై నెంబరు అప్పీలు దావాలో 3నుండి 5 వ రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీకు ముట్టనందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది: 10-10-2023న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చుడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:10-10-2023
పసుపులేటి నరసింహ రావు,
అప్పీలెంట్ తరపు అడ్వకేటు,
13/2 అరండల్ పేట,సెల్: 9848334346

NOTICE
IN THE COURT OF THE HON'BLE VII ADDL.DIST.JUDGE::VIJAYAWADA
A.S.No: 170 /2015

Between:
A.P. Capital Region Development Authority(CRDA), (Formerly known as VGTM UDA) Rep.by its Commissioner, Vijayawada ....Appellant
And
T.Sarada Valli & Others .....Respondents
To,
R-4: Motha Prathima Priyadarshini , D/o. B.V.Prasanna Kumar,
R-5: Perikala Prasanthi , D/o.Late B.V.Prasanna Kumar,
R-6: Bollapalli Sandeep, S/o.Late B.V.Prasanna Kumar,
All are R/o.Door No:40-9/4-2/1,Plot No:103A,Muncipal Employees Colony, Opp.Pinnamaneni Poly Clinic, Patamata,Vijayawada.

పై నెంబరు అప్పీలు దావాలో 4నుండి 6 వ రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీకు ముట్టనందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది: 10-10-2023న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చుడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:10-10-2023
పసుపులేటి నరసింహ రావు,
అప్పీలెంట్ తరపు అడ్వకేటు,
13/2 అరండల్ పేట,సెల్: 9848334346

NOTICE
IN THE COURT OF THE HON'BLE VII ADDL.DIST.JUDGE::VIJAYAWADA
A.S.No: 175 /2015

Between:
A.P. Capital Region Development Authority(CRDA), (Formerly known as VGTM UDA) Rep.by its Commissioner, Vijayawada ....Appellant
And
Madala Venkateswara Rao & Others .....Respondents
To,
R-3: Motha Prathima Priyadarshini , D/o. B.V.Prasanna Kumar,
R-4: Perikala Prasanthi , D/o.Late B.V.Prasanna Kumar,
R-5: Bollapalli Sandeep, S/o.Late B.V.Prasanna Kumar,
All are R/o.Door No:40-9/4-2/1,Plot No:103A,Muncipal Employees Colony, Opp.Pinnamaneni Poly Clinic, Patamata, Vijayawada.

పై నెంబరు అప్పీలు దావాలో 3నుండి 5 వ రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీకు ముట్టనందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది: 10-10-2023న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చుడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:10-10-2023
పసుపులేటి నరసింహ రావు,
అప్పీలెంట్ తరపు అడ్వకేటు,
13/2 అరండల్ పేట,సెల్: 9848334346

యుటిఎఫ్ స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-గుడివాడ : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) స్వర్ణోత్సవాల సందర్భంగా చేపట్టిన గోల్డెన్ జూబ్లీ ప్రచార జాత ఇచ్ఛాపురం నుండి ఏలూరు మీదుగా బాపులపాడు (కృష్ణాజిల్లా) నుండి గుడివాడ పట్టణంకు గురువారం రాత్రి చేరుకుంది. తొలుత యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.ఎ. ఉమా మహేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు. ఈ ప్రచార జాతకి మద్దతు తెలిపిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.సి.పి రెడ్డి మాట్లాడుతూ 49 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా అనేకమంది ఉపాధ్యాయులు త్యాగాలతో యుటిఎఫ్ అభివద్ధి అయిందని తెలిపారు. ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చిన పాలకులు హామీల అమలు చేయకుండ, ఉపాధ్యాయులను వేధిస్తున్నారని మండిపడ్డారు. ఈ జాతాలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు రాష్ట్ర కోశాధికారి గోపిమూర్తి, కార్యదర్శి ఉమామహేశ్వరరావు లు మాట్లాడుతూ రాష్ట్ర అక్టోబర్ 1వ తేదీన విజయవాడ, కానూరులోని సిద్ధార్ధ ఇంజనీరింగ్ కాలేజీ నందు స్వర్ణోత్సవాల ప్రారంభ సభ జరుగనుందని తెలిపారు. ప్రచార జాతలో పాల్గొన్న వారిలో కష్ణాజిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి కనకరావు, జే లెనిన్ బాబు లు గౌరవ అధ్యక్షులు నీలం ప్రభాకర్ రావు, జిల్లా కార్యదర్శి రవిబాబు, ఏవీ వరలక్ష్మిలు, స్థానిక నాయకులు అమ్మన బాబు, సతీష్ కుమార్, శేషగిరి, శ్రీనివాస్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

నూతన భవనాలు ప్రారంభం

ప్రజాశక్తి-మోపిదేవి : గ్రామాలలోని ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉంచేందుకే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నూతన భవనాలను నిర్మిస్తున్నట్లు అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. మోపిదేవి మండల పరిధిలోని కోసూరువారిపాలెం గ్రామంలో రూ. 20.60 లక్షలతో నిర్మించిన డాక్టర్ వైయస్సార్ ఆరోగ్య కేంద్రం, రూ. 43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాలను పంచాయతీ సర్పంచ్ కోసూరు అనూష అధ్యక్షతన శుక్రవారం రమేష్ బాబు ప్రారంభించారు. ఎంపీటీసీ సభ్యులు సనకా వెంకట రాజేష్ బాబు, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ కోసూరు శివనాగమల్లేశ్వరరావు ల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి ఉప్పాల వెంకటేశ్వరరావు ఏర్పాట్లను పర్యవేక్షించగా నూతన భవనాలను రమేష్ బాబు సంప్రదాయబద్ధంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, సర్పంచులు గరికపాటి వెంకటేశ్వరరావు (బుల్లి), వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మత్తి వెంకట సత్యనారాయణ, పిఎసిఎస్ చైర్మన్లు కోసూరు కోటేశ్వరరావు, ఆది రాంబాబు, గరికిపాటి గోవింద రాజులు పాల్గొన్నారు.

వెంట్రప్రగడలో గడపగడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి పెదపారుపూడి : మండల పరిధిలోని వెంట్రప్రగడ సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ౨ పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ శుక్రవారం నిర్వమించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. ఎంపీపీ గోగం సురేష్ సర్పంచి అప్పికట్ల ఆశాజ్యోతి గోలసోమేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు చదలవాడ పద్మజ, జాజుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ సభకు ముమ్మర ఏర్పాట్లు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో నాలుగో విడత వరాహి యాత్ర ప్రారంభం కానున్న దృష్ట్యా ఆదివారం సాయంత్రం పవన్ కళ్యాణ్ బహిరంగ సభ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయను ఉండటంతో అందుకు సంబంధించిన ఏర్పాట్లను ఆ పార్టీ నాయకులు బొమ్మ రంగా నిర్వహిస్తున్నారు. కృష్ణ గుంటూరు జిల్లాల నుంచి లక్షలాదిగా పార్టీ కార్యకర్తలు అభిమానులు తరలి వస్తారని ఆశిస్తున్న నేపథ్యంలో వారికి తోడు తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రేణులు కూడా పెద్ద సంఖ్యలో హాజరవుతారని భావిస్తున్నారు. దీనితో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, మచిలీ పట్నం ఇంచార్జ్ బండి రామకష్ణ ఆధ్వ ర్యంలో ఏర్పాట్లను నిర్వహిస్తున్నారు.

జెండర్ సెన్సిటైజేషన్ కోర్స్ ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం అధిపతి డి.ఎం రత్నకుమారి ఆధ్వర్యంలో జెండర్ సెన్సిటైజేషన్ కోర్స్ ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మచిలీపట్నం రిజిస్టర్ ఆఫీస్ లో సబ్ రిజిస్టర్ గా విధులు నిర్వహిస్తున్న సి హెచ్ రజిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో అవకాశాలను అందిపుచ్చుకుంటూ కుటుంబాన్ని సమాజాన్ని వృత్తిని సమన్వయం చేసుకోవాలని, బహుముఖ ప్రజ్ఞ చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సి పాల్ రాజనాల అహంకారం, కోఆర్డినేటర్ పిబి సంధ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.

PEOPLES CLINIC
Governorpet, Vijayawada

MEDICAL & HEALTH

AP State Govt. Medical Reimbursement facility available at

PEOPLES CLINIC
Governorpet, Vijayawada.

Contact Number :
98666 48038

మహారాజశ్రీ నందిగామ 16వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో

E. P. No. 4/2023 In O. S. No. 2/2022

Between:-

తోట శైలజ ...డి. హెచ్. ఆర్

మరియు

దొడ్డ వెంకట నాగేశ్వరరావు ...జె .డి.ఆర్

పై నెంబర్ E.P లో జెడిఆర్ అయినా దొడ్డా వెంకట నాగేశ్వరరావు, తండ్రి అప్పారావు, 53 సంవత్సరాలు , డోర్ నెంబర్ 16-170/1, నందిగామ. వారికి పై నెంబర్ E.P లో జె డి ఆర్ అయిన దొడ్డా వెంకట నాగేశ్వరరావుకు శ్రీ కోర్టు వారు అనేక పర్యాయములు ఆర్డర్-21 రూల్-34 క్రింద నోటీసులు పంపినను ఉద్దేశపూర్వకంగా తీసుకొనకుండా తిప్పి పంపియున్నారు. ఆ కారణం చేత జెడిఆర్ యొక్క ఆక్షేపణలు తెలియజేయు నిమిత్తం డి హెచ్ ఆర్ దాఖలు చేసిన E.P. వాయిదా ది. 6 -10- 2023 వ తేదీన ఉన్నది. సదరు తేదీన గం. 10.30ని.లకు శ్రీ కోర్టు వారి ఎదుట వ్యక్తిగతంగా కాని, న్యాయవాది ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయువలెను. లేనియెడల మీ పరీక్షమున విచారించి తీర్మానించబడును. ఇందుమూలంగా తెలియజేయడమైనది .

//బై ఆర్డర్//

యర్రంరెడ్డి బాబురావు,
అడ్వకేట్, నందిగామ.
సెల్ నెం. 9440 761 334.

IN THE COURT OF THE HON'BLE XIII ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, VIJAYAWADA

I.A. No. 774/2019 in O.S. No. 202/2012

Between :

Alapati Jagannadham ... Petitioner /Plaintiff

And

Yanamandra Manikya Mala and others ... Respondents / Defendants

To,

The Respondents 3 to 6

R3 : Miriyala Vijaya Bhanu, W/o Surinaidu @ Suryanarayana, Agricultural Labour, R/o D.No. 12-80/C, Sundaraiah Nagar, Tadepalli, Tadepalli Mandal, Guntur District - 522 501.

R4 : Marrapu Samba Siva Rao, S/o Simhachalam, R/o D.No. 74-12-2/9D, Patamata, Vijayawada-10. Krishna District.

R5 : Lanka Durga Prasad, S/o Tata Naidu, Business, R/o D.No. 62-7-13, Old Ramalayam Street, Patamata Lanka, Vijayawada-10.

R6 : Pallem Tirumal Rao, S/o Manikyala Rao, R/o D.No. 14-118, Manikya Nagar, Kanuru Village, Penamaluru Mandal, Krishna District.

పై నెంబరు పిటీషన్‌లోని రెస్పాండెంట్స్ 3 to 6 కు శ్రీ కోర్టువారు సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా వాది యొక్క నోటీసు తీసుకొను నిమిత్తం ఉత్తర్వులు జారీచేసి యున్నారు. కావున సదరు రెస్పాండెంట్స్ 3 to 6 ది. 20-10-2023వ తేదీ ఉదయం 10-30 గం.లకు పై చెప్పిన కోర్టులో స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో తెలియపరచడమైనది.

By Order of the Court.

Vijayawada

Date : 30-9-2023

Sri M.Sambasiva Rao,
Smt. M.V.L. Gopi Ratnam,
Sri M.Koti Nagaiah,
Advocates,
D.No. 27-30-7, Akulavari Street,
Governorpet, Vijayawada-2.
Cell : 9949092920

OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam -530020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

R.P.No. 604 of 2018 in OA No. 1041 of 2016

Union Bank of India (e-Andhra bank), Main Branch, Eluru Road, Gudiwada, Krishna Dist

Versus

Mr. Mada Srinivasa Rao & Another

To

(CD 1) Mr. Mada Srinivasa Rao, S/o. Mr. Venkata Subba Rao, D.No. 1-507, NMV Palem, Karlapalem, Guntur District.

(CD 2) Mr. Pendyala Sreekanth, S/o. Mr. Lakshmoji Rao, D.No. 59/A-8/12-4/5, Behind Fun Time, Kanyakaparameswari Colony, Patamata, Vijayawada, Krishna District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM in OA/1041/2016** an amount of **Rs. 80,70,060/- (Rupees Eighty Lakhs Seventy Thousand sixty rupees only)** along with pendentellite and future **interest @ 11.20% p.a. with Quarterly rests w.e.f. 08/12/2016** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/ Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned **on 17/10/2023 at 10.30 a.m.** for further proceedings.

5. In addition to the sum aforesaid you will be liable to pay :

a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.

b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date : 29-08-2023

(B.N.S.V.S.K. BANGARRAJU)
Recovery Officer

IN THE HONOURABLE COURT OF THE 1ST ADDITIONAL DISTRICT JUDGE cum MOTOR VEHICLE ACCIDENTS CLAIM TRIBUNAL AT VIZIANAGARAM
M.V.O.P. No.469/2019

BETWEEN:

Yerra Durgamma and 2 others .....Petitioners

AND:

Kambala Narasimga Rao and 2 others ....Respondents

Notice to Respondent No.1

Hearing date: 13-10-2023

కంబాల నరసింహా రావు, S/o వెంకట నరసయ్య, నెంబర్. AP 16 TE 0649 లారీ డ్రైవర్, C/o నాయుడు చంద్రాలపాడు గ్రామము, కృష్ణా జిల్లా.

పై నెంబర్ కేసులో రెస్పాండెంట్ నెంబర్. 1 పై కోర్టువారి నుండి ఎన్నిపర్యాయములు నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున మీకు నోటీసు నిమిత్తము శ్రీయుత కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీచేయు ఆర్డరు చేసియున్నారు. సదరు ఆదేశానుసారం మీరు **తే13-10-2023దిన ఉదయం గం॥10-30 ని॥కు** పైన తెలిపిన కోర్టువారి ముందు స్వయముగా గాని, వకీలుగారి ద్వారా హాజరు కావలెను. లేనియెడల శ్రీకోర్టువారు మీపరోక్షమున తీర్మానించబడునని ఈపత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఇట్లు

G.K.SundaraRao,
K.NagabushanaRao,
Advocates for the Petitioners,
Vizianagaram.

BEFORE THE HON'BLE JUDGE : ADDITIONAL FAMILY COURT CUM XIV ADDITIONAL DISTRICT JUDGE, VIJAYAWADA
F.C.O.P. No. 779/2023
(MAINTENANCE CASE)

Between :

1. Surisetty Ratna Deepika @ Moturi Ratna Deepika
2. Surisetti Sonnakshi, D/o Lakshman Prasad, Hindu, 9 years, being minor rep. by her mother as a natural guardian i.e., the 1st Petitioner ... Petitioners

And

Surisetty Lakshman Prasad ... Respondent

To,

The Respondent :

Surisetty Lakshman Prasad, S/o late Pandava Krishna Murthy, R/o D.No. 31-8-8/4, Sri Sesha Sai Nilayam, Flat No. S-1, Andhra Bank Street, Maruthi Nagar, Vijayawada-4, Krishna District.

పై నెంబరు పిటీషన్‌లోని రెస్పాండెంట్‌కి శ్రీ కోర్టువారు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా వాది యొక్క నోటీసు తీసుకొను నిమిత్తం ఉత్తర్వులు జారీచేసి యున్నారు. కావున సదరు రెస్పాండెంట్ ది. 31-10-2023 వ తేదీ ఉదయం 10-30 గం.లకు పై చెప్పిన కోర్టులో స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో తెలియపరచడమైనది.

By Order of the Court.

Vijayawada

Date : 26-9-2023

Sri M.Sambasiva Rao,
Smt. M.V.L. Gopi Ratnam,
Sri M.Koti Nagaiah,
Advocates,
D.No. 27-30-7, Akulavari Street,
Governorpet, Vijayawada-2.
Cell : 9949092920

IN THE COURT OF HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE CUM V ADDL. METROPOLITAN MAGISTRATE COURT, Madchal Malkajgiri District., at L B NAGAR
O.S. No.188 of 2022

BETWEEN:

Erusalagandi Hanumanthu, S/o.late Veeraiah .... PLAINTIFF

AND

Smt. S. Jyothy & Others ... DEFENDANTS

NOTICE

To,

1). R. Karuna, W/o.Lakshmipathi Rao, R/o.59-1-18, Ramachandra Nagar, Vijayawada – 520 008. (Defendant No.5)

2). P. Aruna, W/o.Dwijendra Babu, R/o. H.No.8-57, Near Venkateswara takies, Vuyyuru, Krishna Distt.,- 521 165. (Defendant No.6)

Take notice that the Plaintiff has field the above Suit against you & Others declare that the Plaintiff is Owner and Possessor of the Suit Schedule Property of. 200.00 sq. Yds., (167. sq. Mtrs.,) bearing plot No.41-D, in partly Sy. Nos.33/10 and part of 33/11 situated at Chengicherla Village & Grampanchayat, Ghatkesar (M), R.R. District. (Presently comes under Boduppal Muncipal Corporation, Madchal Malkajgiri Dist.,) The above Suit is posted for your apperence on 01-11-2023 at 10-30 am., if you are intrested to contest the matter, you may appear by person or through Counsel, failing which you may be declares ex-parte and matter will be proceeded further in your absence.

(BY ORDER OF THE COURT)

Hyderabad,
21-09-2023.

K L N SWAMY,
Counsel for Plaintiff
Cell No.94401 51002
O/o.6-4-472/4, Krishna Nagar Colony, Axis Bank Lane, Opp. Gandhi Hospital, Secunderabad – 500 080

నవయుగ వైతాళికుడు గురజాడ

జెవివి రాష్ట్ర నాయకులు వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-విజయవాడ: ఆధునిక భావాలకు ఆధ్యుడు నవయుగ వైతాళికుడు మహాకవి గురజాడని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి కొనియాడారు. ఆలిండియా ఘంటసాల చైతన్య వేదిక, జన విజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం సౌజన్యంతో, తెలుగు కళావాహిని, జిఆర్‌కె పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీ కళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ గాంధీనగర్‌లోని శ్రీ హనుమంతరాయ గ్రంథాలయంలో శుక్రవారం రాత్రి జరిగిన ఊరురా జన విజ్ఞానం అభ్యుదయ సాంస్కతిక ప్రచార కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ సభకు కోట వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షత వహించి ప్రసంగించారు. కన్యాశుల్కం లాంటి నాటకం రచించి సమాజంలో ఉన్న సాంఘిక దురాచారాలను పారద్రోలేందుకు గురజాడ చేసిన కషిని అందరూ అభినందించాల్సిందే అన్నారు. తెలుగు కళావాహిని అధ్యక్షులు చింతకాయల చిట్టిబాబు మాట్లాడుతూ గురజాడ అప్పారావు స్ఫూర్తితో తెలుగులో అనేక రకాలైన సాంస్కృత సాంఘిక సంస్కరణ సినిమాలు వచ్చాయని ఇవి ప్రేక్షకులు మన్ననల్ని పొందే అన్నారు. సభానంతరం గాయని గాయకులు సినిమాలోని దేశభక్తి అభ్యుదయ సమాజానికి వెలుగు దారినందించే గేయాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో పావని, పడ్డాది కామేశ్వరి, షబానా, విజయ శ్రీ, ఝాన్సీ, శ్యాం ప్రసాద్ డేవిడ్ రాజ్, వెంకట్ సుదర్శన్ రాజు, కె.వి.కె ఆనంద్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు. అనంతరం గురజాడ రచించిన కన్యాశుల్కంలోని గిరీశం పాత్ర , పుత్తడి బొమ్మ పూర్ణిమ కన్యక వంటి కవితలు వినిపించారు.

మాట్లాడుతున్న కృష్ణామిల్క్ యూనియన్ ఛైర్మన్ ఆంజనేయులు

పాడి రైతుల సంక్షేమమే ధ్యేయం : చలసాని

ప్రజాశక్తి-వన్‌టౌన్: పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా తాము పని చేస్తున్నట్లు కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు చెప్పారు. శుక్రవారం కష్ణా మిల్క్ యూనియస్ 31వ సర్వసభ్య సమావేశం పాల ఫ్యాక్టరీలో జరిగింది. ఆంజనేయులు మాట్లాడుతూ గడిచిన ఆర్థిక సంవత్సరం 2022 -23లో టర్నోవర్‌లో పది శాతం, పాల సేకరణలో 20 శాతం వద్ధి సాధించినట్లు చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలో 55 కోట్లు బోనస్‌ను మూడు విడతలుగా పాడి రైతులకు పంపిణీ చేశామన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.1250 కోట్లు టర్నోవర్ లక్ష్యంగా సమితి కషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరబాబు పాల్గొన్నారు.

ఢిల్లీ సదస్సుకు సర్పంచులు పయనం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: దేశ రాజధాని న్యూఢిల్లీలో శనివారం జరగనున్న సదస్సుకు ఎన్టీఆర్ జిల్లా నుండి ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు మండలాలను అస్పిరేషనల్ బ్లాక్స్ కింద ఎంపిక చేయడం జరిగింది. ఈ సదస్సుకు హాజరయ్యేందుకు పెనుగంచిప్రోలు సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, కొనకంచి గోనెల శ్రీదేవి, గుమ్మడిదురు సర్పంచ్ నక్క కమలమ్మ శుక్రవారం న్యూఢిల్లీ బయలుదేరి వెళ్లారు. తమకు ఢిల్లీ వెళ్లే అవకాశం కల్పించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, జిల్లా కలెక్టర్ డిల్లీరావులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి-గంపలగూడెం: ఆజాదీ కా అమృత మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించినట్లు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి బొల్లెపోగు కిరణ్ కుమార్ తెలిపారు. జాతీయ నాయకులు చిత్రపటాలతో విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని వెంకట జోగయ్య జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ప్రధానోపాధ్యాయురాలు అనంతుల మాధవిలత ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. గండ్రాయి మెయిన్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో ప్రధానోపాధ్యాయులు రమేష్‌బాబు, ఉపాధ్యాయులు జ్యోతికుమారి, సుబ్బారావు, రమాదేవి, పద్మావతమ్మ, దేవదానం, కృష్ణంరాజు పాల్గొన్నారు.

తిరువూరులో 3కె రన్

ప్రజాశక్తి-తిరువూరు: వరల్డ్ హార్ట్ డే సందర్భంగా తిరువూరు వాకర్స్ క్లబ్, అస్టర్ రమేష్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బోసుబొమ్మ సెంటర్ నుండి నిర్వహించిన 3కె వాక్ ను జూనియర్ సివిల్ కోర్టు జడ్జి కె.మోతీలాల్ ప్రంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండె జబ్బుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రతి ఒక్కరు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ తాళ్ళూరి రామకోటేశ్వరరావు, అస్టర్ రమేష్ ఆసుపత్రి డాక్టర్ పూర్ణానందం, అమరావతి ఆసుపత్రి ఛైర్మన్ కోనేరు కష్ణన్, సిటీ కేబుల్ ఛైర్మన్ కిలారు శివరామకష్ణ, శ్రీ వాహినీ ఇంజనీరింగ్ విద్యార్థులు వాకర్స్ పాల్గొన్నారు.

తిరుపతమ్మ హుండీల లెక్కింపు

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి హుండీల ద్వారా రూ.1,44,24,701 ఆదాయం సమకూరిందని ఆలయ కార్యనిర్వహణాధికారి, డిప్యూటి కలెక్టర్ కె రమేష్ నాయుడు పేర్కొన్నారు. శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలోని హుండీల లెక్కింపు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కేవలం మూడు మాసాల వ్యవధిలో పెద్ద మొత్తంలో అమ్మవారికి ఆదాయం సమకూరిందన్నారు. ఈకార్యక్రమంలో గ్రేడ్ 3 ఆలయల కార్యనిర్వహణాధికారులు సుబ్రహ్మణ్య స్వామి, సుబ్బారావు, ఆలయ ఛైర్మన్ చెన్న కేశవరావు పాల్గొన్నారు.

గుండెను సంరక్షించుకోవాలి

ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ గోపాళం శివన్నారాయణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ శివన్నారాయణ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

ప్రతి ఒక్కరూ సరైన జీవన శైలిని అవలంభిస్తూ గుండెను సంరక్షించుకోవాలని ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ గోపాళం శివన్నారాయణ అన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా నగరంలోని డాక్టర్ శివప్రసాద్ హృదయాలయలో శుక్రవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గుండె వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ రూపొందించిన పోస్టర్లు, కరపత్రాలను డాక్టర్ శివప్రసాద్‌తో కలిసి శివన్నారాయణ ఆవిష్కరించారు. శివన్నారాయణ మాట్లాడుతూ ఇతర వ్యాధులతో పోల్చితే హృద్రోగాల కారణంగా అత్యధిక శాతం మంది ప్రాణాలు కోల్పోతున్నారని విశ్లేషించారు. మానసిక ఒత్తిడి, నిద్రలేమి, ధూమపానం, వ్యాక్సినేషన్లు, ఎక్కువ క్యాలరీలున్న ఆహారం తీసుకోవడం వంటివి హృద్రోగాలకు ప్రధాన కారణాలన్నారు. మొబైల్ ఫోన్లు తదితర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లను అధికంగా వినియోగించడం కూడా సమస్యలకు దారితీస్తోందని తెలిపారు. ప్రఖ్యాత ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, హాస్పిటల్ అధినేత డాక్టర్ పి.వి.శివప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పాటించడం, తగినంత వ్యాయామం చేయడం, ధూమపానం వంటి దురలవాట్లకు దూరంగా ఉండటం తదితర జాగ్రత్తలు పాటించడం ద్వారా గుండె వ్యాధుల బారినపడకుండా జాగ్రత్త వహించవచ్చని చెప్పారు. ఛాతిలో నొప్పి, దవడ లాగడం, గుండె దడ, కాళ్ల వాపులు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా తక్షణం వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. ఛాతీలో నొప్పిని గ్యాస్ట్రిక్ సమస్యగా భావించి నిర్లక్ష్యం చేయడం తగదని, నొప్పి గ్యాస్ కారణంగా అయినా వైద్యులను సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిదని చెప్పారు. విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్కరికీ సీపీఆర్ నిర్వహించడంపై శిక్షణనివ్వాలని అన్నారు. తమ ఆసుపత్రిలో ప్రతిరోజూ ఉదయం సీపీఆర్ శిక్షణనిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష్, డాక్టర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

జగన్ రాకను వ్యతిరేకిస్తూ నిరసన

ప్రజాశక్తి-భవానీపురం: వాహనమిత్ర పథకాన్ని విడుదల చేసేందుకు సిఎం జగన్ పశ్చిమ నియోజకవర్గానికి రావడాన్ని వ్యతిరేకిస్తూ జనసేన నగర అధికార ప్రతినిధి షేక్ గయాజుద్దీన్ (ఐజా) నిరసన తెలిపారు. దీంతో పోలీసులు వెంటనే గయాజుద్దీన్‌ను అదుపులోకి తీసుకుని గహ నిర్బంధంలో ఉంచారు. ఈ సందర్భంగా గయాజుద్దీన్ మాట్లాడుతూ మైనార్టీల అభివద్ధికి సీఎం జగన్ తీసుకున్న చర్యలు శూన్యమని విమర్శించారు. పశ్చిమ నియోజకవర్గం అభివద్ధికి సీఎం జగన్ ఏం చేశారని వస్తున్నారని ప్రశ్నించారు.

దోమల మందు పిచికారీ

ప్రజాశక్తి-కంచికచర్ల: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామాల్లో దోమల నివారణకు ఫాగింగ్ మందు పిచికారీ చేశారు. కంచికచర్లలో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో ప్రజలు దోమకాటుకు గురై అంటురోగాలు బారిన పడుతున్నారు. దోమల నివారణకు కంచికచర్ల గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం ఆయా వీధుల్లో మందు పిచికారీ చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి మీర్జావలి పర్యవేక్షించారు.

వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను స్వగృహంలో పట్టణంలోని పద్మావతి నగర్‌కు చెందిన పది మంది గురువారం రాత్రి వైసిపిలో చేరారు. వారికి ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చెరుకుమల్లి రాంబాబు, ఉప్పెలి ప్రసాదు, మల్లెల సాయి పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సర్వే

ప్రజాశక్తి-కంచికచర్ల: జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో భాగంగా గండేపల్లి గ్రామంలో వైద్య సిబ్బంది శుక్రవారం ఇంటింటి తిరిగి సర్వే నిర్వహించారు. శనివారం నిర్వహించే వైద్యశిబిరాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ జెస్సీ లివింగ్ ఫెత్, సిబ్బంది రష్మీ, ఎఎన్ఎం శిరీష పాల్గొన్నారు.

వేణుగోపాలుని మాస కల్యాణం

ప్రజాశక్తి-గంపలగూడెం: జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన నెమలి శ్రీ వేణుగోపాలస్వామి మాస కళ్యాణం ఘనంగా నిర్వహించినట్లు ఆలయ సహాయ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాద్ తెలిపారు శుక్రవారం జరిగిన ఈ కళ్యాణంలో తొమ్మిది మంది ఉభయ దంపతులు పీటలపై కూర్చొని కన్యాదానం చేశారు. ఆలయ పురోహితులు తిరునగరి రాజగోపాలచార్యులు కల్యాణాన్ని నిర్వహించారు.

అభివృద్ధిపథంలో యాక్సిస్ మ్యూచువల్ ఫండ్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ ఎక్కువ మందిని ఆకట్టుకుంటుందని సంస్థ సీఈవో బి. గోపీ కుమార్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని మ్యూచువల్ ఫండ్ సంస్థ కార్యాలయంలో అవగాహణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెట్టుబడిదారులలో రిస్క్ర కాంప్రహెన్షన్‌ను నిర్థారించడానికి ప్రత్యేకంగా సర్వే కూడా నిర్వహించినట్లు తెలిపారు. 1700 మంది యాక్సిస్ సంస్థ వినియోగదారుల ద్వారా సర్వే నిర్వహించి ఎప్పటికపుడు యాక్సిస్ సంస్థ గురించి వాటి కార్యకలాపాల గురించి వినియోగదారులకు తెలియచేస్తున్నామని తెలిపారు.

సిఎంఎలో మోడరన్ అకాడమీకి ర్యాంకులు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:

శివశక్తి

సిఎంఎ (ఐసిడబ్ల్యుఎ) ఇంటర్, ఫైనల్ పరీక్షా ఫలితాల్లో నగరంలోని మోడరన్ అకాడమి విద్యార్థులు జాతీయ స్థాయి ర్యాంకులు సాధించి రికార్డు సృష్టించారని మోడరన్ అకాడమి ఆఫ్ టెక్నికల్ అండ్ జనరల్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ సుంకర పాపారావు తెలిపారు. మొగల్‌రాజపురంలోని సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జూన్ 2023లో జరిగిన పరీక్షా ఫలితాలలో మోడరన్ అకాడి విద్యార్థులు జాతీయ స్థాయి ర్యాంకులు సాధించడం ఆనందంగా ఉందని తెలిపారు. సిఎంఎ ఫైనల్‌లో కె.శివశక్తి జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. అలాగే మోడనర్ అకాడమి అనుబంధ సంస్థ అయిన అన్నపూర్ణ మెమోరియల్ మోడరన్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ బికాం చదువుతూ సిఎంఎ కోర్సు పూర్తి చేసుకోవడం విశేషమని తెలిపారు.

వైభవంగా దుర్గమ్మ గిరిప్రదక్షిణ

ప్రజాశక్తి-వన్‌టౌన్

దుర్గగుడి ఆధ్వర్యంలో శుక్రవారం పౌర్ణమి సందర్భంగా గిరిప్రదక్షిణను ఘాట్ రోడ్డు వద్ద ఇఒ దర్భముళ్ల భ్రమరాంబ, ట్రస్ట్ బోర్డు సభ్యులు ప్రారంభించారు. గిరిప్రదక్షిణ శ్రీ కామధేను అమ్మవారి ఆలయం, కుమ్మరిపాలెం సెంటర్, విద్యాధరపురం నాలుగు స్థంబాల సెంటర్, సితార, కబేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, ఘాట్ రోడ్ మీదుగా డప్పులు, బేతాల నత్యాలు తదితర సాంస్కతిక కార్యక్రమాల నడుమ తిరిగి ఆలయానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు చింకా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు అన్నవరం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్ ఆజాద్‌ని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్‌గా రాష్ట్ర దేవాదాయ శాఖ నియమించింది. ఈ సందర్భంగా శుక్రవారం

చంద్రశేఖర్ ఆజాద్ ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబతో కలిసి దేవస్థానంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి ఆలయ అధికారులతో చర్చించారు. ఇంద్రకీలాద్రి దుర్గమ్మను ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లిఖార్జునరావు దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కర్నాటి రాంబాబు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు.

వైఎస్సార్ వాహనమిత్ర బహిరంగ సభ దృశ్యమాలిక

సిఎంకు స్వాగతం పలుకుతున్న మంత్రి తానేటి వనిత

మంత్రి జోగి రమేష్

మేయర్ భాగ్యలక్ష్మీ

ఎంఎల్‌సి రుహుల్లా

ఎంఎల్ఎ వసంత కృష్ణప్రసాద్

వైసిపి నాయకులు దేవినేని అవినాష్

ఎంఎల్ఎ మొండితోక జగన్‌మోహనరావు

ఎంఎల్ఎ వెలంపల్లి శ్రీనివాసరావు

వైసిపి నాయకులు గౌతంరెడ్డి

ఎంఎల్ఎ సామినేని ఉదయభాను

ఎంఎల్ఎ మల్లాది విష్ణు

ఎంఎల్ఎలు రక్షణనిధి, కైలే అనిల్‌కుమార్

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

కమిషనర్ స్వప్నిల్ దినకర్‌పుండ్కర్

డిసిపి విశాల్‌గున్ని

జడ్‌పి చైర్‌పర్సన్ హారిక దంపతులు

27 నుంచి హ్యాకథాన్ పోటీలు

